# నా...కోపం

రచన
"శ్రీ పాకనాటి"

ఆకలితో ప్రేవులు భాదగా మూల్గుతున్నాయి తిరిగి తిరిగి వళ్ళంత సుస్తీగా వుంది. ఇక ఈ లోకంలో మరోక్షణం బ్రతకడానికి వీళ్ళే నట్లుగా కళ్ళు తిరిగి పోతున్నాయి.

ప్రక్కన్నే ఉన్న కొళాయిలో నాలుగు గ్రుక్కెడు నీళ్ళు త్రాగాను. ప్రాణం కాస్త తేరుకొన్నట్లయింది. ఈ ప్రపపంచంలో నాలాంటి బీదవాళ్ళకి నీళ్ళు, గాలి, అయిన కొంతకు 'ఫ్రీ' గా అస్వాదించడానికి అనుమతించిన మహాజనుల్ని అభినందించకుండా ఉండలేక పోయాను.

అయిన యివి క్షణకాలం త్రాణ, ప్రాణాల్ని ఆదుకొంటాయేకాని...ఓ మానవుడిగా ఈ ప్రపంచంలో బ్రతకటానికి యివే ముఖ్యం మాత్రంకాదు.

అసలు ఈ బ్రతకడం దేనికి? హఠాత్తుగా ఉద్భవించిన ఈ ప్రశ్నకు నా ఇరవై యేళ్ళ అనుభవం ఎలా సమాధానం చెప్పగల్గుతూంది?....ఏమో!...ఎందుకో బ్రతకాలి! అయిన నాలాంటి వాళ్ళు బ్రతకటం కష్టం... నా మనసు అటువేపు ఓసారి యిటివేపు ఓసారి ఊగ్గింది బరువు బాధలతో తికమకపడేతులా దండంలాగ!

రోడ్డుమీద వేగాన్ని పుంజుకుంటు చిర్రెత్తి పరుగెడుతున్నాయి వాహనాలు. ఎందరో రకరకాల మనుష్యులు, ఆఫీసర్లు, చిన్న ఉద్యోగులు, ఒకటే బాటలుగా వెళ్తున్నారు. వాళ్ళంత బ్రతుక నేర్చిన మానవులు. వారి జీవితం పడ్డించిన విస్తళ్ళు. నిజమే వారిలో నాకంటే ప్రత్యేక ఏదో ఉండి తీరాలి! నేనూ ఓ ఉద్యోగంచేస్తే!...ప్రశ్నించుకున్నాను.

ఓరి! పిచ్చిరాయడా! ఇందాకనే గదా రోడ్లెమ్మడి బికారి రాముడిలా ఉద్యోగం వుద్యోగమంటు కంఠశోష ఖర్చు చేశావు. అయినా ఎవరైన పిసరంత సానుభూతి చూపించారా! అసలు వాళ్ళు నిన్ను ఓ ప్రాణమున్న జీవిగా తమ దృష్టిలో చూశారా?...లేదే! అసలు వాళ్ళకంటే నీవేమాత్రం మానవత్వంలో తీసిపోలేదు కదా! పైగా స్కూలు ఫైనలు కూడ వెలగబెట్టావు...నామనస్సు ప్రశ్నకు ఉలిక్కి పడ్డాను. నిజమే! వారికంటే నేనేం తీసిపోయాను. ఉన్న ఆస్థినంతా అమ్మి స్కూలు ఫైనల్ దాక వెలగ బెట్టించింది అమ్మమ్మ. అయినా నన్ను ఏకాకిని జేచి నా అనే శబ్దానికి నిండు సున్న చుట్టి అమ్మానాన్నలతో కలిసిపోయింది అమ్మమ్మ, యిక అగుపించని సుదీర్ఘ తీరాలకు.

అమ్మమ్మ! ఆ వూహ వచ్చేసరికి కన్నీరు నా మురికి చెక్కిలిపై బాటకట్టి అడుసునీళ్ళు లాంటి చిక్కని బొట్లు పడుతూంది. నా దుస్తులుపైన అమ్మమ్మ దేవత తన్ను ఎంత ముద్దుగా పెంచిందని నా అలోచనలు ఆరు వసంతాల ఆవలి గట్టుకు పోయి అదే పనిగా చిగుళ్ళు తొడుక్కున్నాయి.

అవి నా హైస్కూలులో చదువుతున్న రోజులు. ఆ వేళకే అమ్మా నాన్నా అమర లోకపు అంచుల్లో చేరి పోయారు. అయినా అవన్ని నాకప్పుడంతగా అంతు చిక్కని కావు. అసలు ఆలాంటి ఆలోచనలకు అమ్మమ్మ ఏనాడు దోహద మిచ్చేదే కాదు.

తను చెప్పినదే తడవుగా కొండమీది కోతినైనా తెచ్చిచ్చేది అమ్మమ్మ. నేను స్కూలుకు

వెళ్ళిన మరుక్షణం నుంచి ఇంటి గుమ్మంముందు నిరీక్షణలో మునిగి పోయి నే వచ్చిం తర్వాత యింత దృష్టి నీళ్ళుతీసి మెటికలు విరిసి కణతలు నొక్కుకొనేది అమ్మమ్మ. అవంత నాకు ఏనాడు అంతు బట్టేవి కావు.


పండగల పర్వాలకు మంచి మంచి దుస్తులు తెచ్చేది. ఆ మాటకొస్తే మావూరిలో మరో పిల్లాడికి లేనంత మంచి గుడ్డలు. అ గుడ్డల్ని వేసుకొని ఉత్సాహంగా నాతోటి జోడిలతో అమ్మమ్మలాంటి అమ్మమ్మ లేదని సవాలుచేసే వాడిని. నిజంగా యిప్పుడు యోచిస్తే ఆనాడు నాకు అలాంటి దుస్తులు తెచ్చే స్థోమత అమ్మమ్మకు లేదు. పైగా మాకు భూములు కూడ లేవు. అవంత నా తృప్తికోసం ముద్దుగా తెచ్చేవని అనిపిస్తాయి.

అవి నా ప్రీ. ఎస్. ఎస్. ఎల్. సి రోజులు ఆ వేళలకే స్కూలు ఫీజు పైన్‌లో కట్టడం ఆరంభించాను. అయినా అమ్మమ్మ ఎలానో కష్టపడి నేను అడక్కముందే తెచ్చి యిచ్చేది డబ్బు.

స్కూల్ ఫైనల్‌లో అడుగు బెట్టాను. విధి వక్రించింది. పిడుగులాంటి దెబ్బ నెత్తిన కొట్టినట్లు అమ్మమ్మ మరణించింది. అ పైన నా జీవితం పగుళ్ళు పుట్టింది.

స్కూల్ ఫైనల్ పరీక్ష ఫీజు కట్టలేక పరితపించి పోయాను. ఓకోసారి అనిపిస్తూండేది ఎక్కడైనా దూరంగా పారిపోయి ఆత్మహత్య

Grams : "SHIVAJITEX" Phone No. 3616




**T. MARIMUTHU**
**HANDLOOM WEAVING FACTORY**
**SELLUR :: MADURAI-2.**

టి. మారిముత్తు.
హేండ్ లూమ్ వీవింగ్ ఫాక్టరి.
సెల్లూరు : : మదురై-2

చేసుకోవాలని. అలాంటి యోచనలో నావ ళ్ళంత కంపరమెత్తేది. అత్మాంతరాత్మల సంఘర్షణ దాటి కోర్వలేక ఆ ప్రయత్నం మానుకున్నాను. అలాంటి యోచన అలాంటి పరిస్థితుల్లో సురి పరిచయ మైయ్యింది. ఆదుకొంది. ఆప్యాయత చూపింది. నాజీవితం క్రొంజిగుళ్ళు వేస్తుందనుకున్నాను. కాని సుశీ నన్ను విడిచి వెళ్ళిపోయింది వాళ్ళ నాన్న బదిలీతో.

మరలా నా జీవితంలో చిగుళ్ళు పారలేదు సరికదా ఉన్న కాస్త పసిమి నశించి పోయింది. ఈనాడు నాకు ప్రపంచము, నాది, మనుష్యులు, దేవుడుతో నాకేమాత్రము పనిలేదు. ఈ సువిశాల ప్రపంచములో నేను బ్రతుకు లేని అల్పజీవి.

దూరంగా బ్యూక్ కారు రోడ్డులోని శకటాల్ని తప్పించుకొని దూసుకొస్తూంది. వేగంగా రోడ్డుకి అడ్డంగా పరిగెత్తాను. అంతే.....మరేమయిందో......

కళ్ళు తెరిచేసరికి నేనెక్కడున్నానో నాకే అర్థం గావటంలేదు. ఎదురుగా తెల్లటి దుస్తుల్లో నర్స్ నావేపే అదే పనిగా చూస్తూంది. ఆ కళ్ళలో పాతజ్ఞాపకాలు ఏవో కొట్టొచ్చినట్లున్నాయి.

నిజం! సుశీ!...గట్టిగా నా పెదలు ప్రేలాయి. సుశీ! అ మత్తుకళ్ళలో ఎదో మూగగా మాట్లాడింది. ఆ మాటలలో నాకేదో ఆత్మానుభూతి. అయినా ఓ క్షణం !

సుశీ! యిలా రా! దగ్గరకు వచ్చింది నా బహువుల్లో ఒక్కసారి యిముడ్చుకోవాలని భారంగా చేయిచూపాను. సుశీ! అందలేదు. దీర్ఘంగా మూల్గాను గుండెలో కలుక్కమంది. సుదీర్ఘంగా మిత్తి లక్కమంది.

నేను ఆ కొత్తప్రపంచంలో 'నా' అనే నా కోసం వెదుక్కుంటున్నాను, వెద్కుకుంటూనే ఉన్నాను......!

## తంగబప్పం పొగాకు
కారైకుడి.
(తమిళనాడు)


## క థాం జ లి
[చక్కని కథల మాస పత్రిక]
[స్థాపితము 1938]

విడి ప్రతి ... 25 పై.
సంవత్సర చందా ... రూ 5-00.
(ప్రత్యేక సంచికలతో సహా)
అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరకును.